రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



## ఆశ్రమాలు,విద్యా సంస్థలకు రిజిష్ట్రేషన్లు తప్పనిసరి : జిల్లా సంక్షేమ అధికారి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 6, (ప్రభాతవార్త)** దివ్యాంగుల సంక్షేమానికి నిర్వహించే ఆశ్రమాలు, పాఠశాలలు, వివిధ సంస్థలకు రిజిష్ట్రేషన్లు తప్పనిసరిగా ఉండాలని, అనుమతులు లేకుండా నడిపితే కఠిన చర్యలు ఉంటాయని మేడ్చల్ జిల్లా సంక్షేమ అధికారి కె.శ్రీలత స్పష్టం చేశారు. శుక్రవారం ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో ఎవరైనా అనుమతి,రిజిష్ట్రేషన్ లేకుండ నడపటానికి వీలు లేదని కఠినంగా చర్యలు ఉంటాయన్నారు. దివ్యాంగుల సంక్షేమ చట్ట ప్రకారం రిజిష్ట్రేషన్ కోసం ఈ నెల 14వ తేదీలోగా జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 15వ తేదీ తరువాత రిజిష్ట్రేషన్లు లేకుండా నడుపుతున్న సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.

## అంబేద్కర్‌కు మంత్రుల నివాళి



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళుర్పిస్తున్న మంత్రులు

**కొడంగల్,డిసెంబరు 6 (ప్రభాతవార్త)** భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా,ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శుక్రవారం కొడంగల్‌లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన మంత్రులు అనంతరం కొడంగల్ మార్కెట్ యార్డులోని హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ కమ్యూనిటీ కిచెన్ ప్రారంభించిన అనంతరం అక్కడే అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినిలతో మంత్రులు సహపంక్తి అల్పాహారం చేశారు.



## వృత్తి నైపుణ్యం పొందడంలో
# యువత విఫలం

**యాచారం,డిసెంబరు 6, ప్రభాతవార్త**

కాలం మారుతున్న కొద్ది యువత మెరుగైన జీవన విధానం పొందేందుకు ఆలోచించుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. ఉన్నత చదువులు అసభ్యసించడంలో యువత వెనుకంజ వేస్తున్నారు. కొంతమంది ఉన్నత చదువులు చదివిన నైపుణ్యం,శిక్షణ పొందడం, వృత్తిని ఎంచుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. యువతను సన్మార్గంలో నడిపేందుకు తల్లిదండ్రులు శ్రద్ధ వహించకపోవడమే అందుకు కారణమని అంటున్నారు.దేశ జనాభా పెరగడంతో దేశవ్యాప్తంగా వనరులు తగ్గి ఉద్యోగ అవకాశాలు తగ్గి ఎంతోమంది నిరుద్యోగులుగా నిరాశ నిస్పృహాలతో రోడ్ల వెంబడి తిరుగుతున్నారని అందుకు ప్రధాన కారణం బాల్యం నుండే వారికి చదువు సంస్కారం వంటి అంశాలపై పూర్తిగా అవగాహన కల్పించక పోవడమే కారణం అంటున్నారు. ఉన్నత చదువులు చదివిన వారికి సరైన అవగాహన శిక్షణ కల్పించక పోవడం, ప్రథమంగా లక్ష్యంగా ఎంచుకోవడంలోనే విఫలం అవుతున్నారని అంటున్నారు. చదువులు చదవడం కాకుండా ఏ మార్గంలో పోతే వృత్తిని పెంపొందించుకోవచ్చు ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు అనే అంశాలపై స్పష్టమైన వైఖరి అవగాహన ప్రోత్సహం చాలా అవసరం అంటున్నారు.యువత లక్ష్యం పెద్దదిగా ఉంటే ఉద్యోగ అవకాశాల్లో వృత్తిపరంగా అనుకున్నది సాధించక పోయిన ఒక మేరకు వృత్తిని ఉద్యోగాన్ని సాధించుకోవచ్చని అంటున్నారు. ఉద్యోగ అవకాశాలు ఎక్కడో ఉండవని వాటిని వ్యక్తి తనకు తనుగా సృష్టిం చుకోవాలని మనసుంటే మార్గం ఉంటుందని వ్యాపారవేత్తలు విశ్లేషకులు పూర్వం పెద్దలు అంటున్నారు. ఉద్యోగ అవకాశాల కన్నా వ్యాపారంలోనే మెరుగైన జీవన విధానం ఉంటుందని వ్యాపారంలో ఒడిదుడుకులు ఉన్నా లక్ష్యం సాధనలో సరిగా పనిచేస్తే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని అంటున్నారు. ప్రభుత్వాలు నిరుద్యోగ యువత కోసం అందించే శిక్షణ తరగతులను తేలిగ్గా తీసుకోకుండా వాటిలో నైపుణ్యం పొంది ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత స్థాయికి ఎదగవచ్చని పెద్దలు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

## వైభవంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన



**శంషాబాద్, డిసెంబరు 6. ప్రభాతవార్త** శంషాబాద్ పట్టణంలోని రాళ్లగూడలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్టాపన ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ . విగ్రహ ప్రతిష్ట కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించారు. విద్యారణ్య భారతి స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. టిఆర్ఎస్ నాయకుడు కార్తీక్‌రెడ్డి, బిజెపి నాయకులు బుక్క వేణుగోపాల్, మైలార్దేవ్పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, చల్ల నరసింహారెడ్డి, మెట్టు సాయికుమార్. నూతి శ్రీకాంత్ గౌడ్. ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు, మున్సిపల్ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మున్సిపల్ నాయకులు గణేష్ గుప్త, నూడల వెంకటేష్ గౌడ్, సంజయ్ యాదవ్, గడ్డం శేఖర్ యాదవ్, పారేపల్లి శ్రీనివాస్ గౌడ్, బండి శ్రీధర్ యాదవ్, మోహన్ రెడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాతా శిశు ఆసుపత్రిలో ప్రోటోకాల్ రగడ .!
### ఆసుపత్రి సూపరింటెండెంట్‌పై చీఫ్‌విప్ ఫైర్
### మనస్థాపంతో రాజీనామాకు సిద్ధం..?



మాతా శిశు ఆసుపత్రిలో క్యాంటిన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్, చీఫ్ విప్, ఎమ్మెల్యే

**తాండూరు, డిసెంబరు 6, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరులోని మాతా శిశు ఆసుపత్రిలో ప్రోటోకాల్ రగడ నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం తాండూరు పట్టణంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌తో పాటు శాసనమండలి చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా పట్టణంలోని మాతా శిశు ఆసుపత్రిలో మహిళా సంఘాల ఆద్వర్యంలో తీసుకున్న రుణాలతో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ రగడ నెలకొంది. ఈ కార్యక్రమాన్ని తమకు ఎందుకు ఆహ్వానం అందించలేదంటూ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రి సూపరిండెంట్‌పై తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. దీంతో మనస్థాపానికి గురైన అసుపత్రి సూపరిండెంట్ రవిశంకర్ రాజీనామా చేసేందకు సిద్దమయ్యారు. ఈ విషయం బయటకు పొక్కడంతో రాజకీయ వర్గాల్లో కలవరం రేగింది.

# మార్పు రాలే.. బతుకు మారలే..!

**కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలపై నిలదీస్తాం**
**కాంగ్రెస్ గ్యారంటీల గారడిని ప్రజలకు వివరిస్తాం**
**ఎమ్మెల్యే శంకర్ గారూ.. లక్ష్మీదేవి పల్లి ఏమైంది..?**
**షాద్‌నగర్‌లో బిజెపి నేతల మీడియా సమావేశం**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

**షాద్‌నగర్, డిసెంబరు 6 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో మారింది పాలకులేనని పాలన కాదని, రాష్ట్ర దోపిడీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దొందు దొందేనని, పాలనలో మార్పు రాలే ప్రజల బతుకులు మారలేదని, ఈ దగాకోరు ప్రభుత్వాన్ని నిలదీసేందుకు తెలంగాణ సమాజం సిద్ధంగా ఉందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిలు ధ్వజమెత్తారు. శుక్రవారం ఏబీ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతుందని, రైతులకు మాత్రం భరోసా రాలేదని అన్నారు. రైతు భరోసా పేరుతో 15000 ఇవ్వలేదని, రైతు కూలీలకు 12 వేలు మాయమాటలే తప్ప ఆచరణలో లేదన్నారు. రుణమాఫీ అరకొరేనని, వరి బోనస్‌పై బోగస్ మాటలు చెబుతున్నారని విమర్శించారు. మహాలక్ష్మి అని మహిళలను మోసం చేశారని, ఆడబిడ్డలకు ప్రతినెల అందని రూ.2500, రూ.500 సిలిండర్ రాయిలీ కార్యక్రమం ఉందన్నారు. సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని, ఒక్క డబుల్ బెడ్‌రూమ్‌ను కూడా పంచలేదని విమర్శించారు. యువ వికాసం పథకం పేరిట అబద్దాలు చెప్పి ఐదు లక్షల విద్యా భరోసా కార్డు ఉత్త మాటలేనని విమర్శించారు. మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ హామీ అబద్ధమేనని అన్నారు. ఒకప్పుడు రెండు వేల పింఛన్ వచ్చేదని, అదే గగనం అనుకుంటే రూ.4000 పింఛన్ ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

**ఎమ్మెల్యే శంకర్ గారూ లక్ష్మీదేవిపల్లి ఏమైంది..? : నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**

ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటినా లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం పనులు ఏమయ్యాయని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను పత్రికా ముఖంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో లక్ష్మీదేవిపల్లి కీలకమని గుర్తుచేశారు. నాడు బీఆర్ఎస్ హయాంలో లక్ష్మీదేవిపల్లిపై హామీలు గుప్పించి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీ, ఈ రిజర్వాయర్ నిర్మాణంపై కనీసం ఒక ఎకరా కూడా సేకరించలేదని విమర్శించారు. నియోజకవర్గంలో లక్ష్మీదేవిపల్లి నిర్మాణం జరిగితే రియల్ ఎస్టేట్ దెబ్బతింటుందన్న పాలకుల కుట్ర కోణం ఇందులో ఉందని ఆరోపించారు. రియల్ ఎస్టేట్ రంగం పడిపోకుండా ఇక్కడ లక్ష్మీదేవిపల్లి పనులు ప్రారంభించడం లేదని విమర్శించారు. ఎమ్మెల్యే శంకర్ ఈ వ్యవహారంలో చొరవ చూపాలని డిమాండ్ చేశారు.

**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితిలో లేరు : అందె బాబయ్య**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ఏడాదిలోనే ప్రభుత్వం విఫలమైందని అందె బాబయ్య విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్ష హోదాలో శనివారం హైదరాబాద్‌లో జరగబోయే బీజేపీ బహిరంగ సభకు జేపీ నడ్డా వస్తున్నారని, ఈ కార్యక్రమాన్ని పెద్ద జయప్రదం చేయాలని బాబయ్య పిలుపునిచ్చారు.

**ప్రశ్నిస్తే విమర్శించడం సరికాదు : పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**

బాధ్యత గల ప్రతిపక్షానిగా బీజేపీ నాయకులు విమర్శిస్తే సర్దుకోవాల్సిన కాంగ్రెస్ నాయకులు దౌర్భాగ్యమైన భాషతో వ్యక్తి గత దూషణలకు దిగుతున్నారని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మండిపడ్డారు. విమర్శలు స్వీకరించి అవసరమైతే అభివృద్ధి ఎలా చేయాలో నేర్చుకోవాలని మాటకు మాట సమాధానం కాదని అన్నారు. పాలనలో కేంద్రంలో తమ బీజేపీ ప్రభుత్వం పెద్దలు ఉన్నారని, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ డీకే అరుణ లాంటి వారితో ప్రజలకు అవసరపడే అభివృద్ధి పనులు తీసుకోవాలే తప్ప విమర్శించి ఎమ్మెల్యే ఏం సాధించలేరని అన్నారు. వీలైతే నియోజకవర్గంలో ఉన్న 400 పరిశ్రమల్లో యువతకు ఉద్యోగాలు ఇప్పించాలని, రైతులకు సాయం చేయాలని, విద్య, వైద్య రంగాల్లో మెరుగైన సేవలు అందించాలని హితవుపలికారు. ప్రజలు ఐదేళ్ల కోసం అవకాశం ఇచ్చారని, మంచిగా పాలించి బుద్ధిగా ఉండాలని విష్ణువర్ధన్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో బీజేపీ నేతలు చెంది మహేందర్ రెడ్డి, దేపల్లి అశోక్ గౌడ్, చంది మహేందర్ రెడ్డి, వెంకటేష్ గుప్త, మఠం రుషికేష్, వెంకటేష్, ఎంకనోళ్ల వెంకటేష్, ఇస్నాతి శ్రీనివాస్, ప్రశాంత్, హరి భూషణ్, రఘురాం గౌడ్, సుధాకరప్ప, బాల్‌రాజు, నర్సింలు, కృష్ణ యాదవ్, నరేందర్ రెడ్డి, రవి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక కారిడార్.. భూసేకరణ ప్రారంభం

**హకీంపేట్‌లో ప్రజాభిప్రాయ సేకరణ**
**-కేసులు ఎత్తివేస్తే ఆలోచిస్తాం..**
**-తహసిల్దార్ వివరణతో పునరాలోచనలో రైతులు**
**-రైతుల అభిప్రాయాలను గౌరవిస్తాం,**
**ప్రతి అంశం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం**



రైతుల అభిప్రాయాలను సేకరిస్తున్న రెవెన్యూ అధికారులు

**దుద్యాల,డిసెంబరు 6, ప్రభాతవార్త:** దుద్యాల మండలంలోని హకీంపేట్, పోలేపల్లి, లగచర్ల రెవెన్యూ గ్రామాలలో పారిశ్రామిక క్యారీడర్ కోసం భూసేకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. పారిశ్రామిక కారిడార్ కోసం భూసేకరణలో భాగంగా శుక్రవారం హకీంపేట్ గ్రామంలో రెవెన్యూ అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. మండల తహసిల్దార్ కిషన్‌నాయక్ రైతులతో మాట్లాడారు. ఇక్కడి రైతుల, ప్రజల అభిప్రాయాలను గౌరవించి ప్రభుత్వం ఫార్మా విలేజ్ కోసం గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ రద్దుచేసి, ఇండస్ట్రియల్ క్యారీడర్ ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఇందులో భూములు కోల్పోయే రైతులకు మార్కెట్ విలువతో 3 రెట్లు పరిహారం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ నుండి మాకు వచ్చిన సూచనల ప్రకారం ఎకరాకు 15 లక్షల పరిహారం, డిటిసిపి అప్రూవ్డ్ లేఅవుట్‌లో ఒక ఎకరాకు 125 గజాల ప్లాటు, అర్హతను బట్టి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం, ఇందిరమ్మ ఇళ్ళను కల్పిస్తామని అన్నారు. భూ సేకరణ చట్టం ప్రకారం భూములు ఇవ్వడానికి సమ్మతించిన రైతులు రికార్డులో ఉండి కబ్జాలో ఉన్నవారు ఈ1, జీ1 ఫారం నింపి ఇవ్వాలన్నారు. కాస్తులో ఉండి బుక్కులు లేని వారు ఈ2, జి2 ఫారం నింపి ఇవ్వాలన్నారు. రైతులు మాట్లాడుతూ, రోడ్ సైడ్ భూములకు 80 నుండి 90 లక్షల ధర పలుకుతుందని, 15 లక్షల పరిహారం ఇస్తే రైతులు ఎలా ఒప్పుకుంటారని అన్నారు. కొందరు రైతులు సర్వే నెంబర్ ఒకచోట ఉంటే ఇంకో చోట కాస్తు చేస్తున్నారని, వారికి ఎలా న్యాయం చేస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములు ఎస్సీ, ఎస్టీ, బీసీ నిరుపేదలకు చెందాలి కానీ గ్రామంలోని కొందరు పలుకుబడి గల వ్యక్తులు ఎక్కువ భూములు పట్టాలు చేసుకుంటే పేదలకు ఎలా న్యాయం జరుగుతుంది అన్నారు. అసలు కాస్తుదారులకు బుక్కులు లేవని కొందరు కాస్తులో లేకున్నా పాసు బుక్కులు పొందారని, కాస్తులో ఉండి భూమిని నమ్ముకున్న రైతులకు న్యాయం చేయాలన్నారు. తహసిల్దార్ మాట్లాడుతూ, 252 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో బీసీలు 160, ఎస్సీలు 131, ఎస్టీలు 21, ఇతరులు 20 మందికి పట్టాలు ఉన్నాయని తెలిపారు. 146.34 ఎకరాల పట్టా భూమిలో 157 మంది రైతులు పట్టాదారులుగా ఉన్నారని తెలిపారు. రైతులు చెప్పే ప్రతి విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. మా పిల్లలను జైల్లో పెట్టి మా భూములు అడుగితే ఎలా ఇస్తాం..మమ్మల్ని చంపి మా సమాధులపై కంపెనీలు పెట్టండని, ఇంటిపెద్ద గాని, ఇంట్లో వాళ్ళు గాని జైల్లో ఉంటే ఆ బాధ, మానసిక వేదన ఎలా ఉంటుందో మీకు తెలియదా.. అంటూ సామల బుగ్గప్ప అనే రైతు భావోద్వేగానికి గురయ్యాడు. రైతులు తమ అభ్యంతరాలను తాసిల్దార్‌కు లిఖితపూర్వకంగా మెమోరండం రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కిషన్‌నాయక్, ఉప తాసిల్దార్ వీరేష్ బాబు, ఆర్ఐ రవి కిషోర్, రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



రాష్ట్రమంత్రి శ్రీధర్‌బాబుకు వినతిపత్రాన్ని అందిస్తున్న బ్రహ్మణ సేవా సంఘం సమితి అధ్యక్షులు

## తెలంగాణ బ్రహ్మణ సంక్షేమ పరిషత్ ఏర్పాటు చేయాలి

**కొడంగల్,డిసెంబరు 6ప్రభాతవార్త**

తెలంగాణా బ్రహ్మణ సంక్షేమ పరిషత్ ఏర్పాటుతో పాటు నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బ్రహ్మణ సేవా సంఘ సమాఖ్య ప్రతినిధులు కోరారు.ఈ మేరకు శుక్రవారం వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ఐటీ శాఖమంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబుకు వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గతంలో మంత్రి శ్రీధర్‌బాబు కృషి వల్లా బ్రహ్మణ సంక్షేమ పరిషత్‌కకు రూ.50కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం పూర్తిస్థాయి బ్రహ్మణ సంక్షేమ పరిషత్ ఏర్పాటు చేసి పేద బ్రహ్మణులకు స్వయం ఉపాధి కోసం,విద్య కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా నిధులు విడుదల చేసి పేద బ్రహ్మణుల అభివృద్ధికి కృషి చేయాలని మంత్రికి అందించిన వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ సందర్బంగా బ్రహ్మణ సేవా సంఘం సమాఖ్య అద్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవశర్మ,కిట్టుస్వామి, దత్తుస్వామి తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే గారూ పద్ధతి మార్చుకో..!
### ఎమ్మెల్యే శంకర్ 'వెలమ కులం' పేరుతో దూషించడం తగదు
### పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆగ్రహం

**షాద్‌నగర్, డిసెంబరు 6 (ప్రభాతవార్త) :** ఒక శాసన సభ్యుడి హోదాలో ఉంటూ శాసనాలను కాపాడాల్సిన వారే బరి తెగించి మాట్లాడడం సబబు కాదని, వెలమ కులం పట్ల షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దూషించిన, బెదిరించిన తీరు మంచి పద్దతి కాదని.. మిత్రమా నీ పద్దతి మార్చుకో అంటూ బీజేపీ సీనియర్ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హితవు పలికారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో బీజేపీ ఏర్పాటు చేసిన మీడియా సమావేశం సందర్భంగా ఆయన ఎమ్మెల్యే శంకర్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే శంకర్ వెలమ కులాన్ని తులనాడడం సబబు కాదని అన్నారు. ఎమ్మెల్యే ప్రయోగించిన భాష, అహంకారం మంచిది కాదని హితవు పలికారు. రాష్ట్రంలో షాద్‌నగర్ నియోజకవర్గానికి రాజకీయాల్లో ఒక మంచి పేరు ఉందని, అలాంటి పేరును చెడగొట్టొద్దని అన్నారు. ఒక శాసనసభ్యుడి భాషను చూసి షాద్‌నగర్ ఇలా ఉందా అని రాష్ట్ర ప్రజలు అనుకుంటారని అన్నారు. ప్రజలు ఓట్లు వేసి గెలిపించింది ప్రజలకు సేవ చేసుకునేందుకునే అని, ఎమ్మెల్యేలు అంటే ప్రత్యేకంగా ఏమీ ఉండదని, వాళ్లు ప్రజల నౌకర్లని అన్నారు. ఒక శాసనసభ్యుడు ఏ వర్గాన్ని, ఏ మతాన్ని కించపరుస్తూ వ్యక్తిగతంగా మాట్లాడకూడదని, ఈ విషయం తెలియదా అని ప్రశ్నించారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్ష హోదాలో ఎవరైనా ప్రశ్నిస్తే వ్యక్తిగత దూషణలకు దిగుతున్న అంశాన్ని కూడా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. అభివృద్ధిపై ఎవరైనా విమర్శిస్తే దానిని సవాలుగా స్వీకరించి ప్రజలకు మంచి చేయాలని, ప్రశ్నించిన వారిని టార్గెట్ చేసి పరుష పదజాలాలు ఉపయోగించడం వ్యక్తిగత దూషణలకు దిగడం సరికాదన్నారు. ఈ సంఘటనపై వెలమలకు వెంటనే క్షమాపణ చెప్పాలని లేకపోతే ఈ ప్రాంతం పేరు ఎమ్మెల్యే మూలంగా చెడిపోయే అవకాశం ఉందని విష్ణువర్ధన్ రెడ్డి సూచించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, కక్కునూరు వెంకటేష్ గుప్త, చెంది మహేందర్ రెడ్డి, దేపల్లి అశోక్ గౌడ్, ఋషికేష్, మల్చలం మురళీ, వెంకటేష్, భూషణ్, పాల్గొన్నారు.



హోంగార్డులను సన్మానిస్తున్న జిల్లా ఎస్పీ

## హోంగార్డులు పోలీసు అధికారులతో కలిసి పని చేయాలి : ఎస్పీ

**వికారాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణలో హోం గార్డ్ అధికారులు, పోలీస్ అధికారులతో కలసి పని చేయాలని జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి సూచించారు. హోంగార్డ్స్ రైసింగ్ డే సందర్భంగా శుక్రవా రం జిల్లా ఎస్పీ కార్యాలయంలో కేక్ కట్ చేసి హోంగార్డ్స్ రైసింగ్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మా ట్లాడుతూ, జిల్లాలోని హోంగార్డ్స్ అధికారులతో కలసి హోం గార్డ్స్ రైసింగ్ డే కార్యక్రమంలో పాల్గొనడం చాల ఆనందంగా ఉందన్నారు. జిల్లా పోలీస్ శాఖలో ఒక భాగమై, పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తి స్తూ హోంగార్డు ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు. వర్షాకాలంలో వాగులు ఉధృతంగా ప్రవహించినప్పుడు, ఎన్నికల సమ యంలో, రోజువారీ విధులలో హోంగార్డ్ ఆఫీసర్స్ అంకిత భావంతో సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలకు రక్షణ కల్పించడంలో బాధ్యతయుతమైన సేవలు అందించడంతో పాటు పొరుగు రాష్ట్రాలలో ఎన్నికల బందోబస్తులో అప్పగించిన భాధ్యతలను నిబద్ధతతో నిర్వహించారని తెలిపారు. హోంగార్డ్స్ ఆఫీసర్స్ యొక్క సంక్షేమానికి ఎల్లప్పుడు ముందుంటానని తెలిపారు. పోలీస్, హోంగార్డ్స్ అధికారులు ఒక కుటుంబం మాదిరి కలసి పని చేయాలన్నారు. హోం గార్డ్స్ అధికారులకు ఏదైనా ఇబ్బంది ఉంటే నేరుగా వచ్చి తనను కలవాలని తెలిపారు. ప్రతి ఒక్క హోంగార్డ్స్ అధికారి తమ కుటుంబం పట్ల బాధ్యతగా ఉంటూ, వారి ఆరోగ్యాల దృష్టి పెట్టాలని అన్నారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలు అందిస్తున్నా ముగ్గురు హోంగార్డ్స్ అధికారులను ఎస్పీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ టి.వి.హన్మంత్‌రావు, ఆర్ఐ డేవిడ్, అంజాత్ పాషా, జిల్లా హోంగార్డ్స్ ప్రసిడెంట్ సుధాకర్, తెలంగాణ రాష్ట్ర హోం గార్డ్స్ ఆర్గనైజర్ చంద్‌పాషా పాల్గొన్నారు.

## జిల్లా అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరణ



ఎస్పీ నారాయణరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న అదనపు ఎస్పీ హనుమంతరావు

**వికారాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** సాదరణ బదిలీల్లో భాగంగా జిల్లా అదనపు ఎస్పీగా బదిలీపై వచ్చిన టి.వి.హనుమంతరావు శుక్రవారం బాధ్య తలు స్వీకరించా రు. అనంతరం జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన టి.వి.హనుమంతరావు మాట్లాడు తూ, జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు కృషి చేస్తానని అన్నారు. అడ్మినిస్ట్రేషన్ పరంగా ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా చక్కగా విధులు నిర్వర్తించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు.

## విద్యార్థి ఆత్మహత్యలకు నిలయంగా కార్పొరేట్ విద్యాసంస్థలు



కార్పొరేట్ విద్యాసంస్థల దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న నాయకులు

**ఘట్‌కేసర్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలు జరుగుతున్నా ప్రభుత్వం నోరుమెదుపడం లేదని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ విమర్శించారు. ఘట్‌కేసర్ అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కార్పొరేట్ విద్యాసంస్థల దిష్టిబొమ్మను దగ్దం చేశారు. రహదారిపై నాయకులు, విద్యార్థులు సర్కార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రస్తారోకో చేశారు. రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ నారాయణ, శ్రీచైతన్య లాంటి కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులను కేవలం మార్కులు, ర్యాంకుల కోసం తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నాయని ఆరోపించారు. యాజమాన్యాలు, అధ్యాపకులు పెడుతున్న వేధింపులు తాళలేక విద్యార్థులు మానసిక వేదన అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. ఆటలు, మానసిక ఉల్లాసం లేకుండా వెలుతురు రాని ప్రదేశాల్లో విద్యాభోధన చేయడం, మార్కుల కోసం ఒత్తిడి చేయడంతోనే తట్టుకోలేక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఎన్నో ఆశలతో విద్యార్థులు ఇంటర్ చదువుతుండగా తీవ్ర ఒత్తిడి పెరిగి బలవంతపు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైన విద్యాసంస్థలపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని లేకుంటే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండి.అన్వర్, ఉపాధ్యక్షులు హరీష్, జిల్లా నాయకులు అజయ్, వెంకట్, మహేశ్, సాయి పాల్గొన్నారు.

## జాతి పోరాటమా.. లేక నీ ఆకలి పోరాటమా..?
### గిరిజన నేత శ్రీను నాయక్

**షాద్‌నగర్, డిసెంబరు 6 (ప్రభాతవార్త) :** లంబాడీ హక్కుల పోరాట సమితి ముసుగులో బీఆర్ఎస్ పార్టీకి ఊడిగం చేస్తున్న ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్ డబుల్ యాక్షన్ డ్రామాలు బంద్ చేసుకోవాలని, లేకపోతే గిరిజనులే నీ తాటతీస్తారని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) గిరిజన విభాగం రంగారెడ్డి జిల్లా చైర్మన్ శ్రీను నాయక్ హెచ్చరించారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీను నాయక్, గిరిజన నాయకులు నెహ్రూ పవార్, రూప్లా నాయక్, రవీందర్ నాయక్, బాలు నాయక్, ప్రేమ్ నాయక్, కారంతోడ్ నారాయణ, తులసి నాయక్, తదితరులు మీడియా సమావేశంలో రాంబల్ నాయక్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతులను గత పదేళ్లుగా నొక్కింది బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అని విమర్శించారు. ఎంతో మంది రైతులను, జర్నలిస్టులను, మహిళలను, ఎవరు ప్రభుత్వానికి ఎదురు తిరిగితే వారిపై అక్రమ కేసులు బనాయించి అవసరమైతే వాళ్లపై రౌడీషీట్లు నమోదు చేయించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదని ఆరోపించారు.

## యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేయండి

-సిడబ్ల్యూసి సభ్యుడు చల్లా వంశీచందర్‌రెడ్డి



శ్రీకాంత్‌ను సన్మానిస్తున్న సీడబ్ల్యూసీ మెంబర్ చల్లా వంశీచంద్‌రెడ్డి

**ఆమనగల్లు, డిసెంబరు6, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ బలోపేతం కావడానికి యువజన కాంగ్రెస్ విశేషంగా కృషి చేయాలని సీడబ్ల్యూసీ మెంబర్, ఏఐసీసీ కార్యదర్శి, కల్వకుర్తి మాజీ శాసనసభ్యుడు చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. పార్టీ సిద్దాంతాలకు లోబడి పనిచేస్తూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వాల వైఫల్యాలను ఎప్పటికప్పుడూ ఎండగట్టాలని ఆయన సూచించారు. ఆమనగల్లు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా నూతనంగా గెలుపొందిన వస్పుల శ్రీకాంత్ శుక్రవారం చల్లా వంశీచంద్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా విజయం సాధించిన విషయాన్ని చల్లాతో పంచుకోగా ఆయన శ్రీకాంత్‌ను అభినందిస్తూ శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఆమనగల్లు మండల యువజన కాంగ్రెస్ బలోపేతానికి పాటుపడాలని సూచించారు.

## టిడిపి సభ్యత్వ నమోదుకు విశేష స్పందన



సభ్యత్వంను పరిశీలిస్తున్న అండేకర్ యాదిలాల్

**ఆమనగల్లు, డిసెంబరు6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదుకు ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని టీడీపీ కల్వకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అడహాక్ కమిటీ సభ్యులు అండేకర్ యాదిలాల్ అన్నారు. టీడీపీలో సభ్యత్వం స్వీకరించే ప్రతిఒక్కరికీ రూ. 5లక్షల భీమా సౌకర్యం ఉంటుందని ఆయన వివరించారు. శుక్రవారం ఆమనగల్లు, వెల్దండ, కడ్తాల మండలాల్లో జరుగుతున్న టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని యాదిలాల్ సందర్శించి పరిశీలించారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ ప్రగతి సాధనలో తెలుగుదేశంపార్టీ క్రియాశీలకంగా వ్యవహరించిందని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రులు దివంగత నేత నందమూరి తారకరామారావు, నారాచంద్రబాబునాయుడు ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికి ఎంతోగానో పాటుపడ్డారని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ పూర్వ వైభవం సంతరించుకుంటుందనే సంకేతానికి సభ్యత్వ నమోదుకు వస్తున్న స్పందనే నిదర్శనమన్నారు. అతి తొందరలోనే తెలంగాణ టీడీపీ మరింత బలంగా తయారవుతుందని యాదిలాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వజ్రలింగం, తిమ్మయ్య, సింహారెడ్డి, బిక్యనాయక్, కాలే శివ, శ్రీనివాస్, మురళీధర్ ఉన్నారు.

## భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను చాటిచెప్పాలి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిభించేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రోట్‌డ్యామ్ స్కూల్ డైరక్టర్ జి.శ్వేతారెడ్డి అన్నారు. చౌదరిగూడ విజయపురికాలనీలోని రోటర్‌డ్యామ్ ఇంటర్నేషనల్‌లో శుక్రవారం పండుగల సంబరాలు నిర్వహించారు. స్కూల్ డైరక్టర్ శ్వేతారెడ్డి విద్యార్థులతో కలిసి రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్కూల్‌లో దేశ సంస్కృతి, సాంప్రదాయాలను తెలయజేసే విధంగా వివిధ మతాల, రాష్ట్రాల పండుగల ఆచార వ్యవహారాలను విద్యార్థులకు అర్థమయ్యేలా 'ఫెస్టివోలం' అనే పేరుతో ఎంతో ఆకర్షణీయంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. డైరక్టర్ శ్వేతారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక అంశాలు, సంస్కృతిపై అవగాహన కల్పించేందకు తల్లిదండ్రులను కూడా భాగస్వాములను చేసి ఇలాంటి ఉత్సవాలనుదసరా, నిర్వహిస్తున్నామని తెలిపారు. దీపావళీ, వినాయకచవితి, ఉగాది, హోళీ, రక్షాబంధన్, బోనాలు తదితర తెలంగాణ పండుగలే కాకుండా దేశవ్యాప్తంగా జరుపుకునే వివిధ రాష్ట్రాల పండుగలైన గురునానక్ జయంతి, ఓనమ్, క్రిస్‌మస్, రంజాన్, బక్రిద్ పండుగల విశిష్టతను ప్రతిబింభించేలా విద్యార్థులు వివిధ వేషధారణలతో అలరిచారు. పిల్లల తల్లిదండ్రులు కూడా పాల్గొని తమపిల్లలతో కలిసి పండుగల ఆనందాన్ని పంచుకున్నారు. ప్రతి విషయంలో పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాలో పాటు ఇతర అన్ని అంశాలపై అవగాహన కల్గించడం చాలా సంతోషాన్నిస్తుందని పలువురు తల్లిదండ్రులు పేరొ క్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.రూపారెడ్డి, టీచర్లు పాల్గొన్నారు.

### భూసారాన్ని పెంచుకోవాలి: ఏఓ

**ఘట్‌కేసర్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** నేలను సంరక్షించుకునే బాధ్యత అందరిపై ఉందని మండల వ్యవసాయాధికారి ఎం.ఎ.బాసిత్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని రైతువేదికలో ప్రపంచ నేల (మృత్తిక) సంరక్షణ దినోత్సవం సందర్భంగా రైతులకు అవగాహన కల్పించారు. మానవాళికి ఆహరం అందించే నేల సంరక్షణ భావితరాలకు ఆరోగ్యకరమైన ఉత్పత్తులను అందించే వ్యవసాయాన్ని చేయాలన్నారు. భూసారాన్ని పెంచుకొని సేంద్రీయ పద్దతుల ద్వారా సాగును చేపట్టాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో ఏఈఓ జగదీష్, రైతులు పాల్గొన్నారు.

### మారుతీనగర్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని వినతి

**ఘట్‌కేసర్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ 4వ వార్డులోని శివారెడ్డిగూడలోని మారుతీనగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మారుతీనగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ నాయకులు మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు. విద్యాకిరణ్ స్కూల్ వీధిలో సీసీ రోడ్డు లేక రోడ్ మొత్తం గుంతలు ఏర్పడి వర్షం వస్తే బురదకుంటగా తయారు అవుతుందని తెలిపారు. ఈసమస్యలను పరిష్కరించేందుకు వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ అధ్యక్షులు వై.రమేశ్‌గౌడ్, ఉపాధ్యక్షులు కె.రామకృష్ణ, ప్రధానకార్యదర్శి ఎస్.అశోక్, కోశాధికారి కె.ప్రవీణ్‌కుమార్, సంయుక్త కార్యదర్శి డబ్ల్యు.పైలెట్‌లు విజ్ఞప్తి చేశారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం హెచ్చరిక

**ఆమనగల్లు, డిసెంబరు 6, ప్రభాతవార్త:** ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేర్చకుంటే నిరసనలు ఉధృతం చేసి డిసెంబర్ 10 నుండి సమ్మె బాట పడుతామని ఆమనగల్లు సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం తెలిపింది. రాష్ట్రశాఖ పిలుపు మేరకు డిసెంబర్ 6, 7, 9 నిరసనలు కొనసాగిస్తామని అయినా ప్రభుత్వం నుండి స్పందన రాకుంటే రాష్ట్రవ్యాప్తంగా సమ్మె కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు. శుక్రవారం ఆమనగల్లు మండల సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. ఎంపీడీఓ కుసుమ మాధురి, తహశీల్దార్ సిహెచ్ లలిత, ఇంఛార్జ్ ఎంఈఓ పాండులకు వినతిపత్రం అందజేశారు. ఆయా కార్యాలయాల వద్ద అధికారులను కలుసుకుని డిమాండ్‌లతో కూడిన వినతిపత్రం అందజేశారు. నిరసన కార్యక్రమంలో మండల మానవ వనరుల కేంద్రం ఉద్యోగులు, కేజీబీవీ ఉపాధ్యాయులు, సిబ్బంది, ఇతర సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మండల అధ్యక్షుడు సాయికుమార్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని వెంటనే పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 19325 మంది ఉద్యోగులు గత 18 సంవత్సరాలుగా చాలీచాలనీ జీతాలతో వెట్టి చాకిరీ చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి తమకు ఇచ్చిన హామీ మేరకు అన్ని డిమాండ్‌లను నెరవేర్చాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఇచ్చిన హామీ అమలుకు నోచుకోకపోవడంతో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్రవ్యాప్త నిరసనలకు శ్రీకారం చుట్టినట్లు సాయికుమార్ వెల్లడించారు. డిసెంబర్ 9లోపు ప్రభుత్వం నుండి సానుకూల స్పందన వస్తుందని ఆశిస్తున్నామని, లేదంటే సమ్మెబాట తప్పదని ఆయన హెచ్చరించారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులకు పదవి విరమణ క్రింద 25లక్షలు, పీటీఐలకు 12 నెలల వేతనం, ప్రతి ఉద్యోగికి 20లక్షల జీవిత భీమా, 10లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీఆర్‌పీలు కిషన్‌నాయక్, షేక్ అహ్మద్, బస్టాండ్ స్కూల్ పీటీఐ స్వప్న, కేజీబీవీ ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు ఉన్నారు



ఆమనగల్లులో ఎంపీడీఓ కుసుమ మాధురికి వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగుల

# కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలపై బిజెపి నిరసన

**ఆమనగల్లు, డిసెంబరు 6, ప్రభాతవార్త:** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కారు పూర్తిగా విఫలం చెందిందని బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్ ఆరోపించారు. రేవంత్ సర్కారు ఏడాది పాలన ఉత్సవాలను ఎందుకు చేసుకుంటుందో ప్రజలకు వివరించవలసిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలను ఎండగడుతూ బీజేపీ రాష్ట్రశాఖ పిలుపు మేరకుడిసెంబర్8న కల్వకుర్తి నియోజకవర్గంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. నిరసనలో భాగంగా పెద్ద ఎత్తున బైక్‌ర్యాలీ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. నియోజకవర్గంలోని ప్రతి మండలం నుండి బీజేపీ శ్రేణులతోపాటు రేవంత్ సర్కారు పనితీరును వ్యతిరేకిస్తున్న ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన సూచించారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మెండెం శ్రీకాంత్‌సింగ్ అధ్యక్షతన విలేకరుల సమావేశం జరిగింది.



ఆమనగల్లులో బీజేపీ శ్రేణులతో కలిసి ప్రచార వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కండె హరిప్రసాద్‌త

ఈసందర్భంగా బీజేపీ నిరసన కార్యక్రమాల గురించి కండె హరిప్రసాద్ వివరించారు. రైతులకబైక్ ర్యాలీని విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలోని ప్రతి మండలం నుండి ప్రజలను పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం బీజేపీ నిరసన కార్యక్రమ కరపత్రాలను స్థానిక కమలనాథులతో కలిసిఆవిష్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కోకన్వీనర్ గోరటి నర్సింహ్మా, వైస్ చైర్మన్ భీమన పల్లి దుర్గయ్య, కౌన్సిలర్లు చెక్కాల లక్ష్మణ్, తల్లోజు విజయ్‌కృష్ణ, చెన్నకేశవులు, మోక్తాల వెంకటయ్య, బీజేవైఎం మండల అధ్యక్షులు వరికుప్పల శ్రీనివాస్, ఎర్రవోలు మహేశ్, శ్రీశైలం, జెజ్జాయిల ఆనంద్‌కుమార్ ఉన్నారు.

# ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలే

**షాద్‌నగర్, డిసెంబరు 06 (ప్రభాతవార్త) :** ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు జాజుల రుద్రకుమార్ హెచ్చరించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఆశా వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశాన్ని కాటేదాన్ ప్రాంతంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆశా వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి సునీత, కోశాధికారి లలిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆశా వర్కర్లకు లెప్రసీ సర్వే బిల్లులు గత మూడేళ్లుగా చెల్లించలేదన్నారు. రాష్ట్రంలో మొత్తం 28వేల పైచిలుకు ఆశా వర్కర్లు ఉన్నారని, అందరికీ లక్షల రూపాయలు పెండింగ్‌లో పెట్టారని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో కార్మికులందరికీ 18 వేల రూపాయల వేతనం చేస్తామని, ఉద్యోగులుగా గుర్తిస్తామని, మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చానా వాటిని ఇప్పటికీ అమలు చేయడం లేదన్నారు. తమ సమస్యలను వెంటనే అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 15న నిర్మల్ జిల్లాలో జీపు జాత ప్రారంభమై రంగారెడ్డి జిల్లాలో ఈనెల 30న మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ ప్రాంతానికి వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలో ఉన్న ఆశా కార్యకర్తలు, కార్మికులు జీపు జాతరను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు రాధిక, సునంద, భాగ్యలక్ష్మీ, మాధవి, బాలమణి, కవిత, సంధ్యారాణి, సరిత తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆశా వర్కర్లు



## ఘన నివాళి

**అత్తాపూర్ డిసెంబరు6, ప్రభాతవార్త :** జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ రాజేంద్రనగర్ సర్కిల్ ఆధ్వర్యంలో శుక్రవారం రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో అధ్యక్షుడు పచ్చ నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం, కోశాధికారి ర్రగడంపల్లి శ్రావణ్ ఆధ్వర్యంలో డా"బి. ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, బి.ఆర్.ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లోళ్ల కార్తిక్ రెడ్డి, మాజీ శాసనమండలి చైర్మెన్ స్వామి గౌడ్ ,కార్పొరేటర్లు పొడుగు అర్చన జయప్రకాశ్ , తోకల శ్రీనివాస్ రెడ్డిలు ముఖ్యఅతిథిలుగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు ఎప్పటికి మారవలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, వ్యవస్థపాక అధ్యక్షుడు పోయిల జీవన్ దాస్, కోరని బాలరాజ్, కోరని దయానంద్ ,మాజీ అధ్యక్షులు పలుగుచెరువు మహేష్, పంబాల రాజు, మంత్రి చంద్రశేఖర్, జోగి రవి, టి ఆర్ శ్రీరాములు, గోల్కొండ రాజు కుమార్, ధనుంజయ్యి, మంగళారం శ్రీనివాస్, ప్రీతంరాజ్, వి.నవీన్, శంకర్ రావు మాదిగ, పచ్చ శ్రీనివాస్, పోయిల మోహన్ రావు, ఎడ్లకాడి చంద్ర శేఖర్, బర్ల సుమన్, గౌతమ్, జనార్దన్, సుధీర్, సంజీవ, ప్రసాద్, బి.జె.పి పార్టీ నాయకులు వై. శ్రీధర్ గారు, అన్ని పార్టీల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు, దళిత సంఘాల నేతలు పాల్గొన్నారు.

## బ్రెయిన్ డెడ్ అయిన మహిళ అవయవదానం...

వనస్థలిపురం, డిసెంబరు 6 ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్‌డెడ్ అయిన మహిళ కుటుంబ సభ్యులు ఆమె అవయవాలను దానం చేయడంతో నలుగురికి కొత్త జీవితం ప్రసాదించినట్లు అయ్యింది. వివరాలు... వనస్థలిపురానికి చెందిన విజత(55) కొత్తపేట చౌరస్తాలో రోడ్డు దాటేక్రమంలో డిసెంబరు 5న బైక్ ప్రమాదానికి గురయ్యింది. ఆమెను చికిత్స నిమిత్తం కామినేని ఆసుపత్రికి తరలించగా... 6న బ్రెయిన్ డెడ్ అయినట్లుగా వైద్యులు నిర్ధారించారు. దీంతో ఆమె భర్త ఇంద్రకంటి సుధాకర్‌రెడ్డి తన భార్య అవయవాలను దానం చేయడానికి అంగీకరించారు. ఆసుపత్రి వైద్యులు జీవన్‌దాన్ ట్రస్టుకు సమాచారం ఇవ్వగా వారు ఆమె అవయవాలను శుక్రవారం సేకరించారు. విజిత నుంచి సేకరించిన కళ్లు, కాలేయం, గుండె, కిడ్నీలను నలుగురికి అమర్చనున్నారు. ఆమె అంత్యక్రియలు శనివారం స్వగ్రామం చిన్న అరిశర్లపల్లిలో జరుగనున్నాయి.

## మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా వినోద్‌కుమార్



శివాసేనారెడ్డిని సన్మానిస్తున్న వినోద్‌కుమార్

**ఘట్‌కేసర్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా కేశపావుల వినోద్‌కుమార్ ఎన్నిక అయ్యారు. ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ విభాగం ఎన్నికల్లో భాగంగా చౌదరిగూడకు చెందిన వినోద్‌కుమార్ తిరిగి మండల అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. వినోద్‌కుమార్‌కు అత్యధికంగా 579 ఓట్లు రావడంతో అధ్యక్షులుగా ఎన్నికైనట్లు ఆన్‌లైన్‌లో ప్రకటించారు. ఈసందర్భంగా వినోద్‌కుమార్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు-రాష్ట్ర క్రీడాప్రాధికారసంస్థ చైర్మన్ శివసేనారెడ్డిని కలిసి శాలువాతో సన్మానించారు. మండలంలో యూత్ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని వినోద్‌కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన పొన్నం తరుణ్‌గౌడ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగా బొమ్మక్ అజయ్, జిల్లా ప్రధానకార్యదర్శి బండ్లగూడెం క్రాంతికుమార్‌గౌడ్, మేడ్చల్ అసెంబ్లీ అధ్యక్షులుగా తోటకూర రాహుల్‌లు ఎన్నిక కాగా శివసేనారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వచ్చారు.

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి



**అత్తాపూర్ డిసెంబరు6, ప్రభాతవార్త :** రాజేంద్ర నగర్ సర్కిల్లోని బాబుల్ రెడ్డి నగర్ లో బిసి, ఎస్సి ఎస్టీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మాజీ డిజిపి గోపినాథ్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులుఅర్పించారునేడు అంబేద్కర్‌ఆశయాలను కొనసాగించాలి సూచించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగజీవనరామ్, మహాత్మా జ్యోతి రావు పూలే ఆదర్శం ప్రాయులని కొనియాడారు. కార్యక్రమంలో చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కే. హరినాథ్, మహిళా అధ్యక్షురాలు కే. సుజాత, ప్రధాన కార్యదర్శి మాలతి, ప్రియాంక, ఏబ్నేజర్, పి. మాధవి సలహాదారులు జ్ఞానేశ్వర్, నాయకులు గుంటి సురేష్, పి. కృష్ణ, సైషిండే, ప్రసాద్ లు పాల్గొన్నారు.

## ఆలయ కమిటీ సభ్యులు శేఖర్‌రెడ్డి



విరాళం అందజేస్తున్న దాతలు

**షాబాద్, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** దాతల సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేసుకోవడం అభినందనీయమని ఆలయ కమిటీ సభ్యులు శేఖర్‌రెడ్డి అన్నారు. షాబాద్ మండల పరిధిలోని సాయిరెడ్డిగూడ గ్రామంలో ఆలయ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు దండు రాహుల్‌గుప్తా శుక్రవారం రూ.21వేలు విరాళం అందజేశారు. ఆలయ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు దండు రాహుల్‌గుప్తా శుక్రవారం రూ.21వేలు విళారం అందజేశారు. ఈసందర్భంగా ఆలయ కమిటీసభ్యులు మాట్లాడుతూ....ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికచింతన అలవర్చుకోవాలన్నారు. దేవాలయం అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అభినందనీయమన్నారు. దాతల సహకారంతో ఆలయం ఎంతో సుందరంగా నిర్మిస్తున్నామని, త్వరలోనే ఆలయ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు ఉన్నారు.

### వికలాంగుల మనోధైర్యంతో ముందుకు సాగాలి...

షాబాద్ ఎంఈవో లక్ష్మణ్‌నాయక్



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేస్తున్న ఎంఈవో

**షాబాద్, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** వికలాంగుల మనోధైర్యంతో ముందుకు సాగాలని షాబాద్ ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ అన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని తాళ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేశారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు వికలాంగులమని అధైర్యపడకుండా మనోధైర్యంతో, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు కార్యక్రమంలో ఉపా ధ్యాయులు విష్ణువర్ధన్‌రెడ్డి.

### షాబాద్‌లో గ్రంథాలయ భవనం ప్రారంభం...

**షాబాద్, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** నేడు షాబాద్ మండల కేంద్రంలో గ్రంథాలయ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.... గత పాలకుల వివక్షతోనే గ్రంథాలయాలు శిథిలావస్థలో ఉన్నాయని, వాటి స్థానంలో నూతన భవనాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. నేడు షాబాద్ మండల కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న భవనాన్ని అన్ని హంగులతో ప్రారంభోత్సవం చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య హాజరవుతున్నట్లు తెలిపారు.

### కాంగ్రెస్ కమిటీలకు ఎన్నికైన నేతలకు సన్మానాలు

రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్



శామీర్‌పేటలో మేడ్చల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన నేతలను సన్మానించి అభినందించిన రాష్ట్ర హాజ్‌కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్, నాయకులు ఎండి అప్జల్‌ఖాన్, తదితరులు

**శామీర్‌పేట, డిసెంబరు 6, ప్రభాతవార్త :** మేడ్చల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఇమ్రాన్‌ను, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సమీర్‌లను రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్, కాంగ్రెస్‌నాయకులు ఎండ అప్జల్‌ఖాన్‌లు వారిని సన్మానించి అభినందించారు. శామీర్‌పేట గ్రామంలో వారిని ఘనంగ సన్మానించి సత్కరించారు. యువజన కాంగ్రెస్ పదవులను ఆన్‌లైన్ ఓటింగ్ పద్ధతిలో ఎన్నికలు జరగటంతో వారి ఆయా పదవులకు ఎన్నిక కావటంతో వారిని ముజీబుద్దీన్, అప్జల్‌ఖాన్‌లు సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఎండి ఫరూఖ్, అజీమ్, తయ్యబ్, పర్వాన్, ఇస్మాయిల్, రియాజ్, పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు



శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ముందస్తుగా బిఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసిన పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్, ఎస్ఐలు, తదితరులు

**శామీర్‌పేట, డిసెంబరు 6, ప్రభాతవార్త :** శామీర్‌పేట ఉమ్మడి మండల బిఆర్ఎస్ నాయకులను శామీర్‌పేట పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. శుక్రవారం ఉదయం బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేల అరెస్ట్‌లను ఖండిస్తూ బిఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేయవచ్చున్న ఉద్దేశ్యంతో ముందస్తుగ నాయకులను అదుపులోకి తీసుకుని అరెస్ట్‌లు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకులను అక్రమంగ అరెస్ట్‌లు చేయటం దారుణమని వారు ఈ అరెస్ట్‌లను ఖండిస్తున్నట్లు బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. దీనిలో శామీర్‌పేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.మోహన్‌రెడ్డి, తూంకుంట మున్సిపాల్టీ బిఆర్ఎస్ అధ్యక్షులు నోముల శ్రీనివాస్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, ఎం.లాలయ్య, డి.బాబు, కౌన్సిలర్ బి.రాజుయాదవ్, ప్రమోద్, మురళి పలువురు నాయకులు ఉన్నారు. శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలువురు బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి ఆ తరువాత వదిలేశారు.



## దేవాలయంలో సిసి కెమెరాలు ఏర్పాటు

**కేశంపేట డిసెంబరు 6 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామంలో స్వయంభూగ వెలిసిన శ్రీ మహాలింగేశ్వర స్వామి దేవాలయములో ఆలయ చైర్మన్ తాళ్ళ నర్సింహులు గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం దాత కుమ్మరి బాల్‌రాజ్ 22,000 వేల రుపాయలతో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు కృషిచేసిన తాళ్ల నర్సింహులు గౌడ్ కు మరియు సిసి కెమెరాల ఏర్పాటు చేసేందుకు ఆర్థిక సహాయాన్ని అందించిన బాల్ రాజును శాలువాతో సత్కరించి అభినందించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కోడూరు శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ జట్టూరి నాగిరెడ్డి,పంది లింగం, తులసి రాములు,గోపని భీమయ్య, కోడూరు నర్సింహులు,టేకుల మల్లేష్,గోపని నరేష్ మరియుకాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



**కేశంపేట డిసెంబరు 6 ప్రభతవార్త** కేశంపేట మండల పరిధిలోని బీఆర్ఎస్ నాయకులు హరీష్ రావు, కౌశిక్ రెడ్డిల అరెస్టుకి మద్దతుగా నిరసన కార్యక్రమం చేపట్టుతారన్న ఉద్దేశంతో ముందస్తుగా కేశంపేట మండల పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులను కేశంపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజ్ కుమార్ తమ సిబ్బందితో కలిసి శుక్రవారం అరెస్టు చేసి స్టేషన్ కి తరలించారు. అరెస్టు అయిన వారిలో పిఏసిస్ చైర్మన్ గంధ్ర జగదీశ్వర్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కొత్తపేట మాజీ సర్పంచ్ కామ్లేకార్ నవీన్ కుమార్, కేశంపేట మాజీ సర్పంచ్ తలసాని వెంకటరెడ్డి, తిరుమల్ రెడ్డి శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ సభ్యులు జమాల్ ఖాన్, మాజీ ఎంపిటిసి మల్లేష్ యాదవ్, సాజిద్, ప్రభాకర్ రెడ్డి, తోట వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## స్వయంకృషితో ఉన్నత శిఖరాలకు ఎదగాలి

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీస కరుణాకర్ రెడ్డి

**కేశంపేట డిసెంబరు 6 ప్రమాత వార్త** నేటి యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయంకృషితో ఉపాధి మార్గాన్ని ఎంచు కొని మరో పదిమందికి ఉపాధి కల్పించే విధంగా ఎదగాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీస కరుణాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన బత్తుల శివకుమార్ నెలకొల్పిన ఇంఫానీ టీ స్టాల్‌ను ఆయన ప్రారంభించారు. గ్రామానికి చెందిన మాడ మోని బాలరాజ్ గౌడ్, నరసింహారెడ్డి, వెంకట్‌రెడ్డి, గుత్తిశేఖర్, రాఘవేందర్, గుత్తి చంద్రయ్య, నిరంజన్,ఖజ, శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి, శ్రీశైలం, నారం జీ, రమేష్, రామ్‌రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**కేశంపేట డిసెంబరు 6 ప్రభతవార్త** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. వర్ధంతి వేడుకల సందర్భంగా ఆ మహనీయుడు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన చూపిన బాటలో నడవాలని ఆయన ఆశయాలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పలువురు అన్నారు. కాకునూర్ గ్రామంలో అంబేద్కర్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నాగిళ్ల భాస్కర్, కిసాన్ మండల అధ్యక్షుడు కోడూరు రాములు, కాకునూర్ మాజీ డిప్యూటీ సర్పంచ్ జట్టూరి నాగిరెడ్డి, తాజా మాజీ డిప్యూటీ సర్పంచ్ తైద పర్వతాలు, రవీందర్ గౌడ్,పంది లింగం, కోరుదు నర్సింలు, గోపని భీమయ్య, తులసి రాములు, డోల్ రాజు, బొట్టు శీను, దన్నే మల్లేష్, గోపని నరేష్, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెళ్లికి పుస్తెమెట్టెలు బహూకరణ



**కేశంపేట డిసెంబర్ 6 ప్రభతవార్త** పేద ప్రజలకు సహాయం చేయడంలో ఉన్నతృప్తి మరి ఏ దాంట్లోనూ ఉండదని కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ తాంధ్ర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామానికి చెందిన పేదింటి ఆడబిడ్డ విజయలక్ష్మి కూతురు శైలజ వివాహానికి విష్ణువర్ధన్ రెడ్డి తల్లి విజయలక్ష్మి చేతుల మీదుగా పుస్తెమెట్టలను బహుకరించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అనునిత్యం పేద ప్రజల కోసం అనేరకాల సేవా కార్యక్రమాలు చేస్తు పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు పుస్తెమెట్టలను బహుకరించిన విష్ణువర్ధన్ రెడ్డిని వారి కుటుంబాన్ని గ్రామస్తులు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుదు నరేందర్ జి, పెళ్లికూతురు బంధువులు గ్రామస్తులు పాల్గొన్నారు.

### గర్భ కోశ వ్యాధులు.. చికిత్స మార్గాలు

**కొడంగల్ రూరల్, డిసెంబరు 6 ప్రభతవార్త** గర్భ కోశ వ్యాధుల నివారణకు చికిత్స అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్, నోహ మాట్లాడుతూ పశు సంతతిని అభివృద్ధి పరు చుకునేందుకు గర్భకోశ వ్యాధి నివారణ చేయించాలని సూచించారు అనంతరం పశువులకు మినరల్ మిక్సర్‌ను పంపిణీ చేశారు. డాక్టర్ నోహ, ఏడి పరమేష్, జుతిళీ రిజువీ వెంకటేష్, శేఖర్ తిజు ప్రసాద్,వీళీ పద్మమ్మ, పాల్గొన్నారు



## మండల ఎంఆర్‌పిఎస్ నూతన కమిటీ ఏర్పాటు

**తలకొండపల్లి, డిసెంబరు 6 ప్రభాతవార్త** తలకొండపల్లి మండల ఎంఆర్‌పిఎస్ నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. తలకొండపల్లి మండల కేంద్రం అంబేద్కర్ భవన్‌లో గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎంఆర్‌పిఎస్ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని బలోపతాన్ని చేయడానికి మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పోతుగంటి కృష్ణ మాది మాదిగ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ఆధ్వర్యంలో నూతన కమిటీల నిర్మాణం చేయడంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఎంఆర్‌పిఎస్ మండల కమిటీ అధ్య క్షులు తుడుం శ్రీను మాదిగ అధికార ప్రతినిధి, కొప్పు యాదయ్య మాది గ ఉపాధ్యక్షులు, ముదిగొండ సంజీవ మాది గప్రధాన కార్యదర్శి పెరుమండ్ల జంగయ్య మాది గకార్యదర్శి ఏదుల శరత్ చంద్ర మాది గకోశాధికారి, పోతుగంటి గణేష్ మాది గప్రచార కార్యదర్శి పేరుమండ్ల నరసింహ మాది గకార్యవర్గ సభ్యులు పేరుమండ్ల చంద్రయ్య మాది గగౌరవ సలదారులు తూర్పు శ్రీను మాది గఈ కార్యక్రమంలో.... పోతుగంటి కృష్ణ మాదిగ, ఎంఆర్‌పిఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పెరుమాండ్ల జ్యోతయ్య మాది గమాజీ సర్పంచ్ తలకొండపల్లి, జోగు రమేష్ మాదిగ మాజీ ఎంపిటిసి పడకల్, కాకి కృష్ణ మాదిగ సీనియర్ నాయకులు, పోతుగంటి యాదయ్య మాది గమాజీ ఉప్పు సర్పంచ్ తలకొండపల్లి, పోతుగంటి శ్రీకాంత్ మాదిగ ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి, పోతుగంటి కుమార్ మాదిగ, విజయ్ మాదిగ, రాజు మాదిగ,తూర్పు శ్రీను మాధిగ, మీసాల మహేష్ మాదిగ, నర్సింహా, నర్సింహా, యదయ్య,పబ్బ సంపత్,కుమార్, విజయ్ పాల్గొన్నారు.

## బాల మల్లేష్ సంతాప సభను జయప్రదం చేయండి

### బుద్దుల జంగయ్య

**శంషాబాద్, డిసెంబరు 6, ప్రభాతవార్త,** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగే బాల మల్లేష్ సంతాప సభను విజయవంతం చేయాలని బికేఎంయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జే. అంజయ్య బుద్దుల జంగయ్య కోరారు. బాల మల్లేష్ మరణం వ్యవసాయ కార్మిక సంఘానికి తీరని లోటని వారన్నారు. 7.8 తేదీలలో రెండు రోజులు రాష్ట్ర సమితి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజున బాల మల్లేష్ సంతాప సభ ఉంటుందని వివరించారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి 8 సాయంత్రం వరకు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు ఉంటాయి ఈ సమావేశాలలో ఉపాధి హామీ కూలీల సమస్యలు వ్యవసాయ కార్మికుల సమస్యలు చర్చించి భవిష్యత్తు పోరాటాలు రూపకల్పన చేయబోతున్నాం అని తెలిపారు.

## సిఎం కప్ క్రీడాపోటీలు

**తలకొండపల్లి, డిసెంబరు 6 ప్రభాతవార్త** సిఎం కప్ 2024 25లో భాగంగా తలకొండపల్లి మండలంలోని ప్రతి గ్రామంలోని క్రీడాకారులకు తెలియజేయునది. గ్రామం పంచాయతిల్లో 7వ తేదీ నుంచి రెండు రోజులు ఖోఖో, కబడ్డీ, సీనియర్, వాలీబాల్ యూ/18 వయసు విభా గంలో క్రీడలు నిర్వహించుకొని గ్రామ జట్లను ఎంపికలు చేయాలని, అలాగే ఎంపిక చేసిన జట్లు తేది 10 నుండి 13 వరకు తలకొండపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో తేదీల వారీగా నిర్వహించు పోటీల్లో పాల్గొనాలని ఎంపిడివో తెలిపారు. 10నాడు కబడ్డీ 11 నాడు ఖోఖో అథ్లెటిక్స్ 12 నాడు వాలీబాల్ పోటీ లు నిర్వహించి జిల్లా జట్లను ఎంపిక చేయబడును. అని అలాగే ఈ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని మండల ఫిజికల్ డైరెక్టర్ వ్యాయామ ఉపాధ్యాయులు సమావేశంలో ఎపిడివో తెలిపారు. అలాగే ఎంఈవో చంప్ల పాల్గొన్నారు.

## బొర్ర నవీన్‌కు సన్మానం



**దుద్యాల,డిసెంబరు 6, ప్రభాతవార్త:** దుద్యాల్ మండల పరిధిలోని కుదురుమళ్ళ గ్రామానికి చెందిన బొర్ర నవీన్ కొడంగల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నిక కావడంతో గ్రామ మాజీ సర్పంచ్ రఘుపతి, కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా బొర్ర నవీన్ మాట్లాడుతూ, తనను ఆదరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని అన్నారు. పార్టీ అభివృద్ధి కొరకు ఎంతైనా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సింహులు, ప్రకాష్, జనార్ధన్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, గ్రామ యువకులు, అయ్యప్పస్వాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి అదృశ్యం

**ఘట్‌కేసర్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** కళాశాలకు వెళ్లిన ఓఇంటర్ విద్యార్థి అదృశ్యమైన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కీసర మండలం బోగారం గ్రామానికి చెందిన దుర్గం అయిలయ్య కుమారుడు శివకిరణ్ (16) ఘట్‌కేసర్‌లోని శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈనెల 4వ తేదీన ఉదయం 9 గంటలకు ఇంటి నుంచి బయలుదేరి కళాశాలకు వెళ్లాడని తెలిపారు. శివకిరణ్ తిరిగి ఇంటికి రాకపోవడంతో కళాశాలకు పోన్ చేయగా కళాశాలకు రాలేదని తెలిసిందని తండ్రి అయిలయ్య తెలిపారు. తన కుమారుడు శివకిరణ్ బోగారంకు చెందిన బాలరాజు అనే వ్యక్తి వెంట బైక్‌పై ఘట్‌కేసర్ బస్‌టెర్మినల్ వరకు వచ్చాడని తెలిపారు. శివకిరణ్ కోసం అంతటా వెతికినా ఆచూకి లభించలేదని ఎత్తు 5.3 అడుగులు ఉంటాడని, తెలుగు, ఇంగ్లీష్ మాట్లాడుతాడని తెలిపారు. ఈమేరకు ఘట్‌కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా బాలుడి మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పి.పరశురాం తెలిపారు.

## 13న గట్టుమైసమ్మగుట్ట ఆలయ టెండర్ల బహిరంగ వేలం

**ఘట్‌కేసర్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** డిసెంబర్ 13న ఘట్‌కేసర్ శ్రీగట్టుమైసమ్మగుట్ట దేవస్థానంలో టెంకాయలు, పూజాసామాగ్రీ సరఫరా హక్కులకు బహిరంగ వేలం వేయనున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి ఎల్.భాగ్యలక్ష్మి శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శ్రీగట్టుమైసమ్మగుట్ట దేవస్థానం మండపంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు దేవాదాయ-ధర్మాదాయశాఖ నియమ నిబంధనలను అనుసరించి నిర్వహించే వేలంలో ఆసక్తి కల్గిన వారు పాల్గొనాలని కోరారు. కొబ్బరికాయలు, పూజాసామాగ్రీ టెండర్ కాలపరిమితి 1 జనవరి 2025 నుంచి 31 డిసెంబర్ 2025 వరకు ఉంటుందని దీనికి రూ.10,000లు ధరావత్తు చెల్లించాలని తెలిపారు. దేవాలయ ఉద్యోగులు, ఆలయానికి బకాయిపడిన వారు వేలంలో పాల్గొనుటకు అనర్హులని, వేలంలో పాల్గొనే వారు ముందుగా దేవస్థానంలో ధరావత్తు చెల్లించాల్సీ ఉంటుందన్నారు. ధరావత్తు చెల్లించని వ్యక్తి వేలంలో ప్రత్యేక్షంగా గాని పరోక్షంగా గాని పాల్గొనే అవకాశం ఉండదని, హెచ్చుపాటదారుని వేలం పాట దేవాదాయశాఖ ఆమోదం మేరకు ఉంటుందన్నారు. వేలం పాట అయిన వెంటనే హెచ్చుపాటదారుడు వేలం సొమ్ము సగం వెంటనే చెల్లించాలని మిగతా సొమ్ము 2 రోజులలోపు చెల్లించాలని పేర్కొన్నారు. దేవస్థానం నిర్దేశించిన స్థలంలోనే సదరు దుకాణం నిర్వహించాలని, ఏడాది కాలపరిమితి ముగిసిన తర్వాత దుకాణాలను ఖాళీ చేసి దేవస్థానంకు అప్పగించాలని పేర్కొన్నారు. సమయానుకూలంగా షరతులు మార్చుటకు, ఎలాంటి కారణం చూపకుండానే వేలం పాటను నిలుపుదల, వాయిదా వేయడానికి దేవస్థానంకు సంపూర్ణ అధికారం ఉందని ఈఓ భాగ్యలక్ష్మి స్పష్టం చేశారు.

## టెక్నాలజీని వినియోగించి ప్రతిభను చాటాలి

**ఘట్‌కేసర్, డిసెంబరు 6, ప్రభాతవార్త:** మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించాలని భారత రక్షణ పరిశోధనాభివృద్ధి సంస్థ శాస్త్రవేత్త కె.రాజశేఖరం అన్నారు. వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఐటీ విభాగంలో హాక్‌అటాక్ రెండు రోజుల సదస్సు ప్రారంభమైంది. టాస్క్ ఐబిఎం, బ్లాక్ కోడ్ వారి సహకారంతో ఏయూలో సదస్సు ఏర్పాటు చేయగా డిఆర్‌డిఎల్ శాస్త్రవేత్త రాజశేఖర ం విచ్చేసి మాట్లాడారు. ఇలాంటి సదస్సులు విద్యార్థుల జీవితాల్లో ఎంతో అభివృద్ధిని కల్గిస్తాయని, వాటి ప్రాముఖ్యత, అనుభవాలను పంచుకుంటారని తెలిపారు. హాక్‌అటాక్‌కు వివిధ కళాశాలల నుంచి 710 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకొని ఉత్సాహంగా పాల్గొన్నారు. ఏయూ ఎస్‌ఓఈ డీన్ వి.విజయ్‌కుమార్, అకాడమిక్ అండ్ ప్రణాళిక డీన్ డాక్టర్ కె.సుధీర్‌రెడ్డిలు హాక్‌అటాక్ విశిష్టతను వివరించారు. అడ్మిషన్స్ డీన్ మహిపతి శ్రీనివాస్‌రావు, శాస్త్రవేత రాజశేఖర ం ఆధ్వర్యంలో చర్చా కార్యక్రమం నిర్వహించారు. ప్రోగ్రామ్ కోఆర్డినేటర్‌గా డాక్టర్ నితీశధర్మ, సైబర్ సెక్యూరిటీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ వైవి.రెడ్డి, ఎంసిఏ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కె.శేఖర్‌రెడ్డి, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్స్ బి.పృథ్వీరాజ్‌గౌడ్, డాక్టర్ జిఎల్.ఆనంద్‌బాబు, ఆశలతా, సౌజన్య, సాయికృష్ణ, స్టూడెంట్ కోఆర్డినేటర్ మహేశ్ తదితరులు పాల్గొన్నారు.




మేడ్చల్ జిల్లాలో మహిళలకు బ్లౌస్‌డిజైన్, డిజిటల్ మార్కెటింగ్‌పై శిక్షణ ప్రారంభించి మాట్లాడుతున్న జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ శివప్రసాద్,పాల్గొన్న తదితరులు

## ప్రభుత్వ పథకాలు, బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

### మేడ్చల్ జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ శివప్రసాద్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 6, ప్రభాతవార్త**

ప్రభుత్వ పథకాలను, బ్యాంకుల రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, మహిళల సాధికారతకు ప్రోత్సాహం ఉంటుందని, వ్యాపారవేత్తలుగా రాణించాలని మేడ్చల్ జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ శివప్రసాద్ సూచించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లాలో 30మంది మహిళలకు అభయ అసోసియేషన్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్, కెనరా బ్యాంకు వారు సంయుక్తంగ బౌస్‌డిజైనర్, డిజిటల్ మార్కెటింగ్‌పై నెల రోజుల పాటు జరిగే శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేర్కొన్న విధంగ మహిళల సాధికారతలో వ్యాపారవేత్తలుగా ఎదగటానికి కావలసిన శిక్షణా క్వాలిటీ పద్దతులను తెలియజేశారు. మహిళల సాధికారతకు అభయ అసోసియేషన్ ఎన్జీఓస్‌సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు. శిక్షణల ద్వారా నాలెడ్జ్, స్కిల్స్‌తో పాటు మంచి భవిషత్ ఉంటుందని అన్నారు. దీనిలో అభయ అధ్యక్షురాలు దెరం ఉష, మెంబర్స్ భాను, షకీలా, అనిత, కోమలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోట్లాది రూపాయలు నీళ్ళ పాలు

### అలంకార ప్రాయమైన నిర్మాణాలు



మైతాబ్‌ఖాన్‌గూడ వద్ద నిరుపయోగంగా ఉన్న మంచి నీటి ట్యాంకులు

**నవాబుపేట డిసెంబరు 6,ప్రభాతవార్త :** నేటి జిల్లా కేంద్రం వికారాబాద్ మున్సిపాల్ పరిధి ప్రజల దాహార్తి తీర్చడానికీ చున్సిపాల్ కౌన్సిల్ వాటర్ సప్లై ఇంప్రూమెంట్, పబ్లిక్ హెల్త్ మున్సిపాల్ ఇంజనీర్ శాఖ ఆధ్వర్యంలో కోట్లాది రూపాయలు వ్యచ్చించి ఉమ్మడి రాష్ట్రంలో మండలం మీదుగా మాంజీర నీటి సరఫరా కోసం శంకర్‌పల్లి నుండి వికారాబాద్ వరకు దాదాపు 40 కిలో మీటర్ల దూరం పైపులైను నిర్మాణం చేశారు. మండల పరిధిలోని మైతాబ్‌ఖాన్‌గూడ వద్ద 400 కెఎల్ సామర్థ్యం గల రెండు ఉపరితల బాండాగారాలు ఎత్తైన కొండపై నిర్మాణం చేశారు. కొన్నాళ్ళు మంచినీటి సరఫరా కొనసాగింది. ప్రజల దహార్థి తీరింది. ఈ నేపథ్యంలో నీటి వినియోగం రుసుము చెల్లించడంలో అధికారులు, పాలకులు వైఫల్యం చెందారని ఈ తరుణంలోనే మాంజీర నీటి సరఫరా మూనాళ్ళ ముచ్చట గానే మిగిలింది. కోట్లాది రూపాయలు ఖర్చుచేసి నిర్మించిన పైపులైను, ఉపరితల బాండాగారాలు అలంకార ప్రాయంగా మారాయి. మాంజీరా నీటిని పైపులైను పరిసరా గ్రామాలు మైతాబ్‌ఖాన్‌గూడ, ఎల్లకొండ, మాదిరెడ్డిపల్లి, పులుమామిడి, నవాబుపేట, తదితర గ్రామాలకు కూడా మాంజీర నీటి సరఫరా చేయించన్నుట్లు ప్రణాళికలు కూడా సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో నీటిని వియోగించుకున్న మున్సిపాల్ అధికాలులు బిల్లులు చెల్లించకపోవడంతో నీటి సరఫరా నిలిచిపోయినట్లు సమాచారం. అనంతరం రాష్ట్రం విభజన జరగడంతో ఈ సమస్య ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నఛందంగా మారింది. కొత్త రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువు దీరింది. మిషన్ భగీరథ పథకానికీ శ్రీకారం చుట్టి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటికి శుద్ధి చేసిన మంచినీటిని సరఫరా చేయడంతో కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన మాంజీర పైపులైను, ఉపరితల బాండాగారాలను అలంకార ప్రాయంగా మారాయి. నిరుపయోగంగా మారాయి.

## రాష్ట్రంలో నియంత పాలన

**బెజ్జంకి, డిసెంబరు 6, ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే అక్రమంగా అరెస్టులకు పాల్పడడం నియంత పాలనకు నిదర్శనమని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు, ఎమ్మెల్యే పాడ కౌశిక్‌రెడ్డిల అరెస్టులను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాదుతూ అక్రమ కేసులకు భయపడేవారు లేరని ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రాక్షస పాలనసాగిస్తుందన్నారు. సమయం వచ్చినప్పుడు ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, కచ్చు రాజయ్య, చింతకింది శ్రీనివాస్‌గుప్త, ముక్కిస తిరుపతిరెడ్డి, నలువాల స్వామి, బొల్లం శ్రీధర్, వంగల నరేష్, దీటి బాలనర్సు,దీటి రాజు, బిగల్ల మోహన్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండీ.అమేర్‌ను సన్మానించిన గ్రామస్తులు

**కేశంపేట డిసెంబర్ 6 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రంలో జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో కేశంపేట మండల పరిధిలోని నిర్దవెళ్లి గ్రామానికి చెందిన యండి.అమేర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం నిర్దవెళ్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆమేర్‌కు పూలమాల శాలువలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముత్యాలు , రామకృష్ణ, ఖాజా పాషా, అజహార్ , సిరాజ్ , శేఖరప్ప, శేఖర్ , షాబుద్దీన్ , జాకీర్ , మోహిజ్ , నయీం, రఫీక్, మజాహార్, శంకర్ , శాకేర్ , సాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌దే ఘన విజయం

### -టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు

**గజ్వేల్, డిసెంబరు 6 (ప్రభాతవార్త):** యువజన కాంగ్రెస్ నాయకులను టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా అనిల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజు, అలాగే గజ్వేల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో గెలిచినందుకు సంతోషంగా ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఒడిదుదుకులకు ఎదురైనా కష్టాలను ఎదుర్కొని యువజన కాంగ్రెస్ విభాగం ఎన్నికల్లో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వివిధ మండలాల ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు కరుణాకర్‌రెడ్డి, నందకుమార్, కిషోర్, సమీర్, సాయికుమార్, ఉమామహేశ్వర్, రాజు, సూరజ్,సల్మాన్, శ్రావణ్, దాసు, సింగం స్వామి, రవి, ప్రభుదాస్, కిరణ్‌లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి నాయిని యాదగిరి, లీగల్ సెల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్‌రావు, గజ్వేల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు భానుప్రకాష్‌రావు, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి రాచకొండ ప్రశాంత్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కొమ్ము విజయ్‌కుమార్, ప్రవీణ్, ఎండి.జానీ, ప్రవీణ్, క్యాసారం బాబా, మామిడి కృష్ణ, కిషోర్, రతన్, రాజు, భాను పాల్గొన్నారు.

## అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

### బిజెపి సీనియర్ నాయకుడు కర్రెడ్ల నరేందర్ రెడ్డి

**కేశంపేట డిసెంబరు 6 ప్రభాతవార్త** అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏం సాధించారని సంవత్సరం సంబరాలు చేసుకుంటున్నారని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు కర్రెడ్ల నరేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చకుండా 6 గ్యారంటీలు 66 పథకాలు అంటూ ప్రజలను మభ్యపెట్టి రెండు లక్షల రుణమాఫీ అందరికీ చేయకుండా కొందరికే చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరని ప్రతి ఒక్క రైతు శనివారం జరగబోయే కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యంపై బిజెపి బహిరంగ సభలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నరేందర్ రెడ్డి అన్నారు.

## ఘనంగా ఇందిరా మహిళ శక్తి సంబరాలు

### పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి, డిసెంబరు 6 ప్రభాతవార్త** తలకొండపల్లి మండలంలోని మహిళ మహిళ సమైక్య భవనంలో శుక్రవారం ఇందిరా మహిళ శక్తి సంబరాలు ఎపీఎం శ్రీదేవి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మహిళలను వ్యాపార,పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కోటి మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రకటించిందన్నారు. మండలంలోని 70సంఘాలకు 9,30,50,000రుపాయలు ప్రకటించిందన్నారు. ఈ సహాయం వివిధ మార్గాల ద్వారా మహిళలకు ఆర్థిక సాయం అందజేస్తోందనీ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట నరసింహగీత, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి,ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాంగ్రెస్ నాయకులు,కాసు శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల మహిళ సంఘాల అధ్యక్షులు వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు అయా బ్యాంకుల ఫీల్డ్ ఆఫీసర్ తదితరులు ఉన్నారు.

## తలకొండపల్లిలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**తలకొండపల్లి, డిసెంబరు 6 ప్రభాతవార్త** తలకొండపల్లిలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత తలకొండపల్లిలోని అంబే ద్కర్ భవనం వద్ద ఉన్న ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశంలో పాలన వ్యవస్థ సరైన పద్ధతిలో నడవాలంటే పునాదుల లాంటి అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని అనుసరించాల్సిం దేనని ఆయన అన్నారు సబ్బండ జాతులు వర్గాలకు సమానమైన హక్కులు సమకూర్చి భారత రాజ్యాంగంలో పొందుపరిచి మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారు కొనియాడారు. భారత రాజ్యాంగం కాపాడుకోవడం కోసం అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నా రు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి,కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి, ఆమనగల్ ఏఎంసీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి,శతాబ్ది టౌన్‌షిప్ అధినేత కాసు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు వివిధ గ్రామాల సర్పంచ్‌లు వార్డు సభ్యులు నాయకులు కాంగ్రెస్ నేతలు తదితరులు ఉన్నారు.

## పూజల్లో మాజీ ఎంపిపి ప్రియాంక శివశంకర్ గౌడ్

### స్వాములకు అన్న ప్రసాద వితరణ



**నందిగామ డిసెంబరు 6 ప్రభాత వార్త** నందిగామ మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో శుక్రవారం నందిగామ తాజ మాజీ ఎంపీపీ ఎం ప్రియాంక శివశంకర్ గౌడ్ స్వాములకు అన్నప్రసాద వితరణ చేశారు. అంతకుముందు ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి దేపల్లె అశోక్ గౌడ్, బి సుదర్శన్ గౌడ్, దేపల్లె కుమార్ గౌడ్, జాంగారి రాములు, మాస్టర్ శివాన్ష్, వెంకటచారి పలువురు స్వాములు పాల్గొన్నారు.

### అంబేద్కర్‌కు ఘన నివాళి



నందిగామలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

**నందిగామ డిసెంబరు 6 ప్రభాతవార్త** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం నందిగామ మండల కేంద్రంలో యువజనసంఘాల నాయకులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక బస్టాండ్ ముఖ్య కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆ మహనీయుడు జాతికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ధారలింగం, ప్రభయ్య,ఏకుల యాదయ్య,చెన్న గళ్ళ శ్రవణ్ , శివగల్లసుమన్, ఏకుల రవి, పబ్బతి కరుణాకర్,పూర్ణం శ్రీకాంత్, జాంగారి రాములు, చేన్నగల స్వామి, ఏకుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

### కొడంగల్ పట్టణ పరిధిలో..



**కొడంగల్ రూరల్, డిసెంబరు 6 ప్రభాతవార్త** బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. వర్ధంతి కార్యక్రమాన్ని ఉద్దేశించి కొడంగల్ తాలూకా అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు యు రమేష్ బాబు అంబేద్కర్ సంఘాల సలహాదారులు ఎం కృష్ణంరాజు టౌన్ అధ్యక్షులు కే చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆధునిక భారతదేశ నిర్మత భారత సమాజాన్ని సమూలంగా ప్రజాస్వామికరించిన ఏకైక గొప్ప సాంఘిక విప్లవకారుడు విద్యావేత్త మేధావి మన దేశ రాజ్యాంగ రూపకర్త బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన చేసిన పోరాటాలను కొనియాడడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు సూర్య నాయక్ అన్నారం సాయిలు బి కృష్ణంరాజు ఏం వెంకటేశం ఎండి నయుం జి అశోక్ పకీరప్ప చిన్నయ్య కనకప్ప జి సాయిలు కే ప్రవీణ్ కౌన్సిలర్ రమేష్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

### బిఎన్‌రెడ్డినగర్‌లో వెల్‌స్పన్ ఫ్రాంచైజీ ఓన్డ్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్

వినూత్న హూమ్‌టెక్స్‌టైల్ ఉత్పాదనల్లో అంతర్జాతీయ అగ్రగామి అయినవెల్‌స్పన్ భారతదేశం అంతటా ప్రథమ ద్వితీయ శ్రేణి నగరాల్లో తన ప్రత్యేక ఫోఫో స్టోర్‌లతో తన ఉనికిని బలోపేతం చేసుకుంటూనే ఉంది. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ బిఎ న్‌రెడ్డినగర్‌లో ఉన్న ఈ స్టోర్ వెల్‌స్పన్ ప్రతిష్టాత్మక బ్రాండ్ కిందహోమ్ టెక్స్‌టైల్ ఉత్పాదనలకు సంబంధించి ప్రీమియం స్టోర్‌గా తనకుంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.

